WASHINGTON COUNTY
OREGON

# వాషింగ్టన్ కౌంటీ బాలల సమబంధిత శాఖ

ఇటీవలి ఫెడరల్ ఇమ్మిగ్రేషన్

ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ పాలసీ అభివృద్ధులు Oregon కమ్యూనిటీలకు అనిశ్చితిని సృష్టిస్తూనే ఉన్నాయి. అనగా, జనవరి 2017 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ వాషింగ్టన్ కౌంటీలో చట్టం అమలు పరచడంలో ఎలాంటి మార్పులు తెస్తుందన్న దానిపై ఆందోళన ఉంది. **చట్టం యొక్క ఉల్లంఘనలను పరిష్కరించడం ముఖ్యం అయినప్పటికీ, వాషింగ్టన్ కౌంటీ మరియు బాలల సంబంధిత శాఖ, పేర్కొన్న ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను అమలు చేయకుండా నిషేధించబడ్డాయి**. ఇమ్మిగ్రేషన్ మరియు కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (Immigration and Customs Enforcement, ICE) డిటైనర్ అభ్యర్థనలను, స్థానికంగా చట్టాన్ని అమలు పరిచే వ్యవస్థ గౌరవించకుండా Oregon చట్టం మరియు ఫెడరల్ జిల్లా కోర్టు నిర్ణయం నిషేధిస్తుంది.

వాషింగ్టన్ కౌంటీ బాలల సంబంధిత శాఖ యొక్క లక్ష్యం, నేరాన్ని తగ్గించడం ద్వారా ప్రజలను రక్షించడం, అపరాధం వల్ల నష్టపోయిన బాధితుల పునరావాసం మరియు యువతకు బాధ్యతాయుతమైన ప్రవర్తనను నేర్పడానికి సమర్థవంతమైన పద్ధతులను ఉపయోగించడం. ఈ పని చేపట్టడం ద్వారా, జాతి, రంగు, లింగం, జాతీయ మూలం, మతం లేదా ఏదైనా ఇతర సంరక్షిత స్థితి అన్న వ్యత్యాసాలు లేకుండా మా కమ్యూనిటీ సభ్యులందరికీ న్యాయమైన ప్రక్రియకు, మా సేవలకు, మద్దతుకు సమాన ప్రాప్యత అందుబాటులో ఉంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఉదాహరణకు, వాషింగ్టన్ కౌంటీ బాలల సంబంధిత శాఖ, బాల్య నేరాల బాధితులందరికీ న్యాయం అందడానికి, అనియంత్రిత ప్రాప్యతను విలువైనదిగా పరిగణిస్తుంది. అదేవిధంగా, యువ నేరస్థులందరికీ మా కమ్యూనిటీలో తగిన విద్య మరియు చికిత్స అందుబాటులో ఉంది. వాళ్ళు మా భవనాలు మరియు కమ్యూనిటీలో సురక్షితంగా ఉంటారని వాళ్ళ కుటుంబ సభ్యులు విశ్వసించవచ్చు. ఈ ముఖ్యమైన పని నిర్వర్తించే అవకాశం మాకు కలిగినందున, మా కమ్యూనిటీ సభ్యులందరి కుటుంబాలను బలోపేతం చేయడానికి మేము నిరంతరంగా కృషి చేస్తాం.

*పునర్విమర్శ 04/23*

**బాలల సంబంధిత శాఖ**
222 N First Avenue, MS 47 · Hillsboro, OR 97124-3000
ఫోన్: (503) 846-8861 · ఫ్యాక్స్: (503) 846-8886 · TTY: 711 · www.washingtoncountyor.gov/juvenile

*సమగ్రత · శ్రేష్ఠత · టీమ్ వర్క్*